నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
సోమవారం | డిసెంబర్ 30. 2024 | www.navatelangana.com

వివాహిత మహిళా అదృశ్యం



నవతెలంగాణ-మిడ్జిల్
మండలంలోని దోనూర్ గ్రామానికి చెందిన వివాహిత మహిళ నేల కంటి పద్మ, ఇంటి నుంచి మూడు సంవత్సరాల పాపను తీసుకొని ఇంట్లో నుంచి వెళ్లిపోయిందని భర్త రవి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు. ఈమె మండ లంలో ఎవరికైనా కనిపించిన మిడ్జిల్ ఎస్సై ఫోన్ నెంబర్ 8712 659348 నెంబర్‌కు సమాచారం తెలుపగలరు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత



నవతెలంగాణ- మిడ్జిల్
అనుమతి లేకుండా దుందిభి వాగు నుండి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు. ఆదివారం మండల కేంద్రం చెందిన సురేందర్ గౌడ్ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీస్ సిబ్బందిని దుందిబి వాగు వద్దకు పంపించి ట్రాక్టర్నును పోలీస్ స్టేషనుకు తీసుకెళ్లారు. అనుమతు లేకుండా ఎవరైనా ఇసుకను తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

దక్షిణ తెలంగాణ క్రీడాకారులపై
చిన్నచూపు..?

- దక్షిణ తెలంగాణ క్రీడాకారుల ఆవేదన
- మొండి వైఖరి, అన్యాయం
- సెలక్షన్ కమిటీ సభ్యులు చెప్పిన పట్టించుకోని వైనం
- ఏఎఫ్ఐ నిబంధనలకు విరుద్ధంగా ఎంపికలు
- స్పందించని అథ్లెటిక్స్ రాష్ట్ర కార్యదర్శి

రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోటీల ఎంపికలో రాష్ట్ర అథ్లెటిక్స్ కార్యదర్శి మొండి వైఖరిని కొనసాగిస్తున్నారని క్రీడాకారుల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మవిశ్వాసంతో మెరుగైన ప్రదర్శన చేసిన దక్షిణ తెలంగాణ క్రీడాకారులను పట్టించుకోకుండా ఎంపికలో పక్షపాత ధోరణి చూపిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి
అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఏఎఫ్ఐ) నిబంధనల ప్రకారం 32 మంది క్రీడాకారులను జాతీయ స్థాయి కి ఎంపిక చేయాల్సి ఉన్నా, కేవలం 24 మందిని ఎంపిక చేయడం పట్ల పలు జిల్లాల సెక్రటరీలు మండి పడుతున్నారు. ప్రత్యేకంగా దక్షిణ తెలంగాణలో ప్రదర్శన చేసిన 5వ, 6వ స్థానాల్లో నిలిచిన క్రీడాకారులను పూర్తిగా పక్కనపెట్టడం గమనార్హం.

తల్లిదండ్రుల ఆవేదన:
"క్రీడాకారుల భవిష్యత్తును హరిస్తున్నారు"
"మా పిల్లల కృషికి గౌరవం ఇవ్వకపోవడం బాధాకరం. దక్షిణ తెలంగాణ క్రీడాకారుల ప్రతిభను నిర్లక్ష్యం చేయడం వారి భవిష్యత్తుపై ప్రభావం చూపుతుంది" అని క్రీడాకారుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. క్రీడలలో ప్రతిభ చూపిన వారికి న్యాయం చేయకపోవడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సెక్రటరీలు ఉన్నంతవరకు క్రీడా కారులకు అన్యాయం జరుగుతుందని వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రంగారావు కాలంలో క్రీడాకారుల్లో వెలుగులు
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో కాటికనేని రంగారావు సేవలు ఇప్పుడు కూడా ఆదర్శంగా నిలిచాయి.ఆయన నాయకత్వంలో రాష్ట్ర స్థాయి ఎంపికలు పారదర్శకంగా జరిగేవి. క్రీడాకారులకు కావలసిన ఫుడ్, అకామిడేషన్ ఏర్పాట్లు మంచి నాణ్యతతో ఉండేవి.2014 విభజన తర్వాత రంగారావు వయస్సు మీద పడటంతో పదవికి రాజీనామా చేశారు.ఆ తర్వాత వరంగల్‌కు చెందిన సారంగ పాణి కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి దక్షిణ తెలంగాణ క్రీడాకారులు పక్షపాత ధోరణి గురవు తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సారంగపాణి పాలనపై ఆరోపణలు
వరంగల్‌కు చెందిన సారంగపాణి కార్యదర్శిగా బాధ్య తలు చేపట్టినప్పటి నుంచి దక్షిణ తెలంగాణ క్రీడాకారులపై చిన్న చూపు చూస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఎంపికల విషయంలో ప్రాంతీయ విభేదం చూపిస్తున్నట్లు జిల్లాల సెక్రటరీలు, క్రీడాకారుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు.

క్రీడాకారుల భవిష్యత్తు ప్రశ్నార్థకమా?
ఏఎఫ్ఐ నిబంధనలు పాటించకపోతే, ఇలాంటి వ్యవస్థ క్రీడాకారుల భవిష్యత్తును పాడుచేస్తుందని పలువురు వక్తలు హెచ్చరిస్తున్నారు. క్రీడలలో ప్రతిభను గుర్తించి మెరుగైన అవకాశాలను కల్పించడం ద్వారా రాష్ట్ర అథ్లెటిక్స్ పునరుద్ధరించడం అవసరమని క్రీడా విశ్లేషకులు సూచిస్తున్నారు.

మోసం ఆపండి : క్రీడాకారుల తల్లిదండ్రులు
ప్రస్తుత కార్యదర్శి మొండి వైఖరిని తక్షణమే నిలిపివేయాలని, అన్ని ప్రాంతాల క్రీడాకారులకు సమాన అవకాశాలు కల్పించాలని తల్లిదండ్రులు,ఆయా జిల్లాల సెక్రటరీలు,సెలక్షన్ కమిటీ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

రైతులకు అవుట్ పుట్, ఇన్ పుట్ సబ్సిడీలు ఇవ్వాలి

- రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు రాములు నాయక్ కు వినతి



నవతెలంగాణ- మహబూబ్ నగర్
గత ప్రభుత్వంలో జిల్లాలో చిన్న సన్నకారు రైతులు ఎంతో నష్టపో యారని ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వంలో రైతులకు అవుట్ పుట్, ఇన్ పట్ సబ్సిడీ ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు జిల్లా కేంద్రానికి ఆదివారం వచ్చిన రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు రాములు నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఉద్యా నవన పంటలకు ప్రాధాన్యత ఇవ్వా లని, దీనికి సంబంధించి 100 శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు సరఫరా చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు సబ్సిడీ ద్వారా ట్రాక్టర్లు అందజేయాలన్నారు. ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షులు ఎం.సాయిబాబా, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, ఎస్టీసెల్ రాష్ట్ర నాయకులు శంకర్ నాయక్, నాయకులు బెక్కరి మధుసూదన్ రెడ్డి, అబ్దుల్ హక్, తాహెర్ తదితరులు ఉన్నారు.

విద్యావ్యవస్థ ను విస్మరించిన గత ప్రభుత్వం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ -మహబూబ్ నగర్
విద్యావ్యవస్థను గత ప్రభుత్వం పది సంవత్సరాలుగా విస్మరించిందని విద్యార్థులకు కావాల్సిన కనీసమౌలిక సదుపాయాలను కూడా కల్పించలేక పోయిందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల,పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలోని బాలుర హాస్టల్‌ను సందర్శించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శ్రమదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యావ్యవస్థ కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.హాస్టల్ విద్యార్థులకు 40% డైట్ చార్జీలు పెంచి వారికి బలవర్ధకమైన ఆహారం అందించడంతో పాటు విద్యావ్యవస్థ బలోపేతానికి 11 వేల ఉపాధ్యాయుల నియమించడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్‌గా అభివృద్ధి చేయుటకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ , వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ ,ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ ,గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ మోహన్ బాబు ,హాస్టల్ వార్డెన్ గోవర్ధన్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నాయకులు అజ్మత్ అలి,మల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే



నవ తెలంగాణ మహబూబ్ నగర్
మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మహబూబ్ నగర్ అర్బన్ మండలానికి చెందిన 35 మందికి కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళా సంక్షేమానికి ఎన్నో పథకాలు ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన గుర్తు చేశారు. అందులో భాగంగా మహిళలలకు ఉచితంగా బస్సు ప్రయాణం తో పాటు సిలిండర్ 500 రూపాయలకు అందిస్తున్నామన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్లు కూడా మహిళల పేరునే వస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అవేజ్, అజ్మత్ అలి, కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

సంతలో ఉచిత భోజనం

నవతెలంగాణ- నవాబ్‌పేట
జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నవాబుపేట మండల కేంద్రానికి సంత కొరకు (అంగడి) చుట్టుముట్టు గ్రామాల నుంచి తండాల నుండి దాదాపు 70 గ్రాముల నుండి వచ్చే ప్రజల కొరకు జేకేట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత భోజనం విజయవంతంగా ముగిసింది.దీంతోపాటు ఆదివారం ఉదయం 7 గంటలకు పత్తేపూర్ మైసమ్మ దగ్గర వానర సమూహమునకు (కోతులకు) పండ్లు కూరగాయలు ఆహారంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి సుధాకర్ చారి మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించి మండల కేంద్రంలో ప్రతి ఇంటికి మరియు సంతకు వచ్చే ప్రజలకు సుధాకర్ జువెలర్స్ కస్టమర్లకు5000 వేల క్యాలెండర్లను పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో డైరెక్టర్ నవాబుపేట వ్యాపార సంఘం అధ్యక్షులు సుధాకర్ చారి.టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు రఘువీర్ శర్మ నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రచార కార్యదర్శి నవాబుపేట డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ పుట్టి ఆంజనేయులు.జంగమయ్యపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వెంకట్ రాజు కిషన్ గూడా కృష్ణ మార్కెట్ డైరెక్టర్ శంకర్ బాలయ్య గౌడ్ కాంగ్రెస్ నాయకులు పుట్టోని పల్లి లోకేష్ కాంగ్రెస్ నాయకులు కొండాపూర్ మహమ్మద్.మహబూబ్ అలీ ట్రస్టు ప్రచార కార్యదర్శిలు.రఘు. జోగు చందు. ఆఫీస్ ఇంచార్జ్ నాగలింగం పాల్గొన్నారు.



భూమి లేని పేదలకు రూ.12వేలు తక్షణమే అకౌంట్లో జమ చేయాలి

- వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు
- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి యాపులు ,మ్యాపులు కాదు
- తక్షణమే పేదలకు ఇండ్లు ఇవ్వాలి



నవతెలంగాణ- జడ్చర్ల
భూమిలేని పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని 12 వేల రూపాయలు దక్షిణమే వారి అకౌంట్లో జమ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం జడ్చర్ల పట్టణం లోని అంబేద్కర్ కళాభవనంలో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన కూడా పేదలకు 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఇంకా అమలు చేయకపోవడం శోచనీయమని అన్నారు సంవత్సరం గడిచిన కూలీలకు డబ్బులు ఇవ్వకపోవడం ఇంతవరకు సమంజసమన్నాడు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలకు తావు ఇవ్వకుండా అర్హులైన పేదల డాటా ప్రభుత్వం దగ్గర ఉందన్నారు. తక్షణమే వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు .ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలన్నిటిని తక్షణమే అమలు చేయాలన్నారు.లేనియెడల తమ సంఘమా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.అనంతరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోలే జగన్, కడియాల మోహన్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయుని పథకం పనులు తక్షణమే ప్రారంభించాలన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చే 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రిజర్వేషన్లను రక్షిద్దాం రాజ్యాంగాన్ని పరిషత్ పరిరక్షించుకోవాలన్నారు. గ్రామాలలో దళితపేటలో పర్యటన నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ పర్యటనలో దళితుల స్థితిగతులపై తమ సంఘం ఆధ్వర్యంలో సర్వేలు కూడా నిర్వహించి అనంతరం జనవరి 6,7 తేదీలలో మండల కార్యాలయాల ముందు ధర్నాలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. హనుమంతు, సహాయ కార్యదర్శి బి పాండుకమిటీ సభ్యులు శివ లీల,యాదయ్య పాల్గొన్నారు.

దళిత హెడ్మాస్టర్ పై దాడికి నిరసనగా ఆందోళన



నవ తెలంగాణ మహబూబ్ నగర్
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కగుడా గ్రామ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న దళిత ప్రధానోపాధ్యాయుడు రాములు పై మతోన్మాదం మూకలు చేసిన దాడిని ప్రతి ఒక్కరూ పండించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం మోటర్ లైన్ ఏరియాలో అశోక్ టాకీస్ చౌరస్తాలో ప్రధానోపాధ్యాయుడు రాములు పై జరిగిన మత ఉన్మాద దాడులను ఖండిస్తూ నిరసన తెలిపారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న దళిత ప్రధానోపాధ్యాయుడు రాములు పై మతోన్మాద మూకలు భక్తి ముసుగులో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అమానుష చర్యను ప్రజలు ప్రజాతంత్ర వాదులు, ఆధ్యాత్మిక వాదులు పార్టీలు, ప్రజా సంఘాలు ఖండించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ, కార్మికులు లౌకిక శక్తులు దీనికి వ్యతిరేకంగా పోరాడాలని తెలిపారు .దోషులను కఠినంగా శిక్షించాలని విధి నిర్వహణలో ఉన్న ఉపాధ్యాయుడిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, మతోన్మాద దుక్షచర్యులను ఖండించారు. సిఐటియు టౌన్ కన్వీనర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ అయ్యప్ప మాలలో ఉన్న విద్యార్థి ని లెక్కల గురించి అడిగి అతను చెప్పకపోవడంతో మిగతా విద్యార్థులతో పాటు అతనిని మందలించడంతో ఆ విషయాన్ని సామాజిక మాధ్యమాల్లో కొందరు విస్తృత ప్రచారం చేశారు.దీంతో ఆర్ఎస్ఎస్ విహెచ్పి బీజేపీ పరివార్ సంస్థలు పెద్ద ఎత్తున పాఠశాలపై దాడి చేసి ప్రధానోపాధ్యాయుడిని కొట్టి కాళ్ళు మొక్కించి అవమానపరిచారని దీన్ని తీవ్రంగా ఖండించారు.ఆవాజ్ జిల్లా కన్వీనర్ సయ్యద్ గౌస్, సయ్యద్ జాంగిర్, తదితరులు ఈ విషయాన్ని తీవ్రంగా ఖండించారు . భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఖాదర్ భాయ్ ,అబ్దుల్ కలాం సోఫీ ,వెంకటయ్య సోహెల్, మున్నసార్ ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయుడిపై జరిగిన దాడిని ఖండిస్తూ నినాదాలు ఇచ్చారు .ప్రధాన ఉపాధ్యాయుడిపై దాడి చేసిన దోషులను శిక్షించాలని ,మత ఉన్మాదం నశించాలని, లౌకికత్వం, ప్రజాస్వామ్యం వర్ధిల్లాలని , నినదించారు .

నేరాలు పెరిగిన నిబద్ధతతో పనిచేశాం

- మహిళలపై హింస రోడ్డు ప్రమాదాల ఆపడమే లక్ష్యం
- జిల్లా ఎస్పీడీ.జానకి



నవ తెలంగాణ -మహబూబ్ నగర్
2023 ఏడాదితో పోలిస్తే 2024లో వివిధ నేరాలలో కేసులు పెరిగినప్పటికీ పోలీస్ శాఖ తరపున నిబద్ధతతో పనిచేశామని జిల్లా ఎస్పీ డి జానకి అన్నారు. ఆదివారం జిల్లా ఎస్పీ కార్యాల యంలో 2024 పోలీస్ శాఖ వార్షిక నివేదికపై ఆమె స్పందించారు.మహబూబ్‌నగర్ జిల్లాలో 2023 ఏడాదిలో 5869 కేసులు నమోదైయితే 20204 ఏడాదిలో5869 కేసులు నమోదైనట్లు వారు వెల్లడించారు.కేసులలో స్వల్ప పెరుగుదల ఉన్నప్పటికీ ఈ ఏడాదిలో వచ్చిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలను ఛాలెంజ్ తీసుకొని పోలీస్ శాఖ ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా నిర్వహించామని తెలిపారు.మహిళల భద్రత కోసం జిల్లా వ్యాప్తంగా సి టీం ఆధ్వర్యంలో 110 అవగాహన సదస్సులు నిర్వహించి, 88 మంచి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు.మహిళల కోసం ప్రత్యేక పోలీస్ స్టేషన్ భరోసా సెంటర్ ద్వారా కుటుంబ తగాదాలు భార్యా భర్తల మధ్య వచ్చే విభేదాలకు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ కేసుల సంఖ్యను తగ్గిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది అత్యధికంగా జడ్చర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 913 కేసులు నమోదు కాగా అత్యల్పంగా మైలా పోలీస్ స్టేషన్ లో 130 కేసులు మాత్రమే నమోదైనట్లు ఆమె తెలిపింది. ఈ ఏడాదిలో రాష్ట్రంలో సంచలనం సృష్టించిన 3 కేసులను ఛేదించి నిందితులను రిమాండ్ పంపిచామని తెలిపారు. పోలీస్ శాఖ విశ్లేషణ ప్రకారం జిల్లాలో ఎక్కువ శాతం రోడ్డు భద్రత పైన అవగాహన లేని వాహనదారులు ప్రమాదానికి గురై చనిపోతున్న కేసులు ఎక్కువ నమోదయితున్నాయని ఆమె వెల్లడించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో భద్రత గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి ప్రత్యేక కార్యచరణ ద్వారా వాహనదారుల్లో అవగాహన కల్పిస్తున్నా మని తెలిపారు. పట్టణంలో ఆటోలో ప్రయాణించే వారికి రక్షణ కోసం ఆటోలకు నెంబర్లు వేసి ఏవైనా కేసులు నమోదైతే ఛేదించడానికి వీలు అయ్యే రకంగా ఇప్పటివరకు 5698 ఆటోలకు నెంబర్లు వేసినట్లు ఆమె వెల్లడించారు. మైనర్ బాలికలపై వేధింపులు అత్యాచారం గతంలో నివారించేందుకు పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటూ నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని ఈ ఏడాది ఫోక్స్ చట్టానికి సంబంధించి 112 కేసులు నమోదైనట్లు ఆమె వెల్లడించింది. అనుమానమైన ఫోన్ కాల్స్ వచ్చిన మెసేజ్లు వచ్చిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆమె గుర్తు చేశారు. 2024 ఏడాదిలో 210 సైబర్ కేసులు నమోదు కాగా అందులో 55 లక్షల నగదును రికవరీ చేశామని తెలిపారు. 483 సైబర్ నేరాల అవగాహన సదస్సు నిర్వహించామన్నారు. జిల్లాలో 2023 ఏడాదిలో 171 రౌడీ సీటు కేసులు ఉండగా ఈ ఏడాది కేవలం 3 రౌడీషీట్ నమోదు చేసినట్లు ఆమె తెలిపారు. ఇలా ఈ ఏడాది జిల్లాలో శాంతి భద్రతలను కాపాడడంలో ఒక రకంగా పోలీసులు సఫలీకృతం అయ్యామని ఆమె ఆనందం వ్యక్తం చేసింది. 2025 ఏడాదిలో జిల్లాలో రోజురోజుకీ మహిళలపై పెరుగుతున్న హింస వేధింపులు దాడులను నివారించేందుకుగాను అదే విధంగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టేందుకు ప్రణాళిక రూపొం దించుకొని ముందుకు వెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.ఈ విలేకరుల సమా వేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐలు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ట్రాలీ బోల్తా

నవతెలంగాణ నవాబ్ పేట
ట్రాక్టర్ ట్రాలీ అదుపు తప్పి బోల్తా పడిన ఘటన మండల పరిధిలోని కాకర్ల పహాడ్ సమీపంలో చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్‌నగర్ నుంచి నవాబ్ పేట మండల పరిధిలోని ఓ గ్రామా నికి చెందిన రైతు తన వ్యవసాయ పొలానికి విద్యుత్ స్తంభాలు ట్రాక్టర్ తో తీసుకుని వస్తుండగా బోల్తా పడిందన్నారు.ఆ ట్రాక్టర్‌లో పన్నెండు స్తంభాలు ఒకే సారి తీసుకుని రావడమే కాకుండా డ్రైవర్ అతి వేగంగా వస్తున్న సందర్భంగా ట్రాలీ అదుపు తప్పి ఒక్కసారిగా స్తంభాలు కిందపడిన సంఘటన భయాందోళనకు గురిచేసిందన్నారు.వెంటనే అప్రమత్తమై డ్రైవర్ ట్రాక్టర్ లో నుంచి దూకి ప్రాణాలు కాపాడుకున్నాడు.

డబుల్ బెడ్ రూమ్ ప్రాంగణానికి దయాకర్ రెడ్డి పేరు పెట్టాలి: అభిమానులు

నవ తెలంగాణ-మహబూబ్ నగర్
దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండలం పేరూర్ గ్రామంలో గతంలో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కొత్తకోట దయాకర్ రెడ్డి కృషితో ఐదు ఎకరాల వ్యవసాయ పొలంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ప్రాంగణానికి స్వర్గీయ దయాకర్ రెడ్డి పేరు పెట్టాలని ఆయన అభిమానులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ...భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని బడుగు,బలహీన వర్గాలకు తల దాచుకోవడానికి తనకాంటూ కొంత స్థలం ఉండాలని దూరదృష్టితో అప్పటి ప్రభుత్వ పెద్దలను ఒప్పించి గ్రామంలో బీసీ కాలానికి 5 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వంచే కొని గ్రామా ప్రజలకు ఇవ్వడం జరిగిందన్నారు.దీనికి అప్పటి జిల్లా పరిషత్ చెర్మన్ సీతా దయాకర్ రెడ్డి కృషి అభినందనీయం. ఇద్దరి సహకారంతో బడుగు బలహీన వర్గాలకు ఇండ్లు నిర్మించుకోవడానికి ప్లాట్లు అందుబాటులోకి వచ్చాయనీ పేర్కొన్నారు.ప్రస్తుతం నిర్మించిన డబుల్ బెడ్ రూములు కూడా అదే స్థలంలో నిర్మిచారన్నారు. కావున డబుల్ బెడ్ రూమ్ ప్రంగానానికి స్వర్గీయ కొత్తకోట దయాకర్ రెడ్డి పేరును పెట్ట వలిసిందిగా ప్రభుత్వ పెద్దలను, అధికారులను దయాకర్ రెడ్డి అభిమానులుగా కోరుతున్నామన్నారు.దయాకర్ రెడ్డి, సీతా దయాకర్ రెడ్డి కృషి వల్ల గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు గ్రామంలో సీసీ రోడ్లు, స్కూల్ అదనపు గదులు,హాస్టల్ నిర్మాణం, బోర్ వాటర్,వాటర్ ట్యాంకులు, మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన వ్యక్తి గా ఆయనకు మనవంతుగా గ్రామంలో భవిష్యత్ తరాల నాయకులకు కూడా అయన మార్గదర్శకులు కావాలని ఆయన్ను సదా అయన సేవలను గుర్తు చేసుకుంటూ ఉండటానికి అయన పేరును గ్రామంలో డబుల్ బెదురూమ్ లకు పెట్టాలని అయన అభిమానులుగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ

నవతెలంగాణ మహమ్మదాబాద్
మండల కేంద్రంలో శ్రీనివాసులు గురుస్వామి,చిన్నేష్ స్వామి, మౌనేష్ గురు స్వామి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి18 వ నారికేళ మహా పడిపూజ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా కొనసాగింది. ముందుగా మహమ్మదాబాద్ శివాలయం నుంచి కాంతిమల శిఖరం వరకు గణపతి,అయ్యప్ప స్వామి కలశములు శోభయాత్ర,గణపతి,కుమారస్వామి అలంకరణ మహోత్సవం,అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగాయి..ఈ మహా పడిపూజకు ముఖ్యఅతిథిగా పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు...అనంతరం అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. స్వామి వారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామి వారి కృప చల్లని చూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శాంతి రగ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే.ఎం నారాయణ, స్వాములు రాజు,గోపాల్, నాగరాజు, బాలరాజ్, చెన్నయ్య,గోవర్ధన్, నర్సింలు,సాయికుమార్ రెడ్డి, వేణు గౌడ్,గోపాల్, రవి,తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
సోమవారం | డిసెంబర్ 30. 2024 | www.navatelangana.com

ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ - ఆత్మకూర్

అమరచింత ఎత్తిపోతల లబ్ధిదారుల సంఘం ఆధ్వర్యంలో అమరచింత మండల కేంద్రంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి జూరాల సాగునీటి విడుదలపై ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూరాల ప్రాజెక్టు సాగునీరు వారబంధి విధానాన్ని ఫిబ్రవరి 2025 నుంచి ప్రారంభించాలన్నారు. ప్రస్తుతం వారబంధి విధానంతో రైతులు వారి నాతో వేసుకోలేక పోతు న్నారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో అధ్యక్షులు సౌజన్య రెడ్డి , ప్రధాన కార్యదర్శి ఆంజ నేయులు పాల్గొన్నారు.



అదుపుతప్పి కారు బోల్తా ..

- ఒకరికి స్వల్పగాయాలు

నవతెలంగాణ - పెబ్బేరు

అదుపుతప్పి కారు బోల్తా పడ్డ సంఘటన పెబ్బేరు సమీపంలోని 44వ జాతీయ రహదారి బైపాస్ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం., కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లా షాదీపూర్ గ్రామానికి చెందిన సచిన్, లత దంపతులిద్దరూ బెంగళూరుకు హైదరాబాదు నుంచి బెంగళూరుకు వెళ్తుండగా కారు అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న లత స్వల్పంగా గాయపడ్డారు. ఆమెను 108 అంబులెన్స్ లో ప్రభుత్వాస్పత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా దెబ్బతింది.



రోడ్డు పక్కన అదుపుతప్పి బోల్తా పడ్డ కారు

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే

- పలు శంకుస్థాపనలు, అభివృద్ధి అంశాలపై ప్రత్యేక చర్చ
- పాల్గొన్న పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభాలు, శంకుస్థాపనలపై త్వరలోనే వనపర్తికి రానున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గ పరిధిలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు సంబంధించిన అంశాలతో పాటు, విద్య వైద్యం వ్యవసాయం సాగునీరు లాంటి తదితల అంశాలపై చర్చించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ప్రత్యేక భేటీలో నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి పాల్గొని పార్లమెంటు పరిధిలో నిర్వహించనున్న ఉద్యోగ మేళా, రుణమేళాకు సంబంధించిన అంశాలపై చర్చించారని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వనపర్తి నియోజకవర్గానికి వచ్చే తేదీని త్వరలోనే ప్రకటించనున్నామని ఎమ్మెల్యే చెప్పారు.

చివరి ఆదివారం చర్చిలో సందడి



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండల కేంద్రంలోని క్రైస్ట్ బాప్టిస్ట్ చర్చ్ లో ఆదివారం చిన్నారులకు క్రీడలు నిర్వహించి పలు కార్యక్రమాల్లో సందడి చేశారు. పాస్టర్ మోజెస్ అధ్వర్యంలో సంఘ పెద్దలు కలిసి ప్రార్థనల అనంతరం చిన్నారులకు పలు క్రీడలు ఆడించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య, శ్యామ్, సంఘస్తులు, చిన్నారులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీఓకు వినతి



నవ తెలంగాణ - పానగల్

పానగల్ మండలంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఐ(ఎం) పానగల్ మండల కమిటీ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్య నాయక్ నేతృత్వంలో మండల కమిటీ సభ్యులు ఆదివారం ఎంపీడీవో గోవిందరావుకు వినతి పత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏం బాల్య నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు . మండలంలో ప్రజలు వివిధ సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. ప్రధానంగా రేషన్ కార్డులు , పింఛన్ , ఇందిరమ్మ ఇండ్లు, డ్రైనేజీ , రోడ్డు తదితర మౌలిక వసతులు లేవని అన్నారు. ఈ సమస్యలన్నింటికీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంఘాల ఐక్యత పరిచి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని అమ్ములు చేసే విధంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు జీ. వెంకటయ్య , ఏం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు మండలంలోని తుంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జీ. దామోదర్ రెడ్డి మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదివారం ఉదయం ఆయన స్వగృహానికి చేరుకొని మృతదేహానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీకాంత్ రెడ్డి, మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు ,మాజీ అధ్యక్షులు రహమతుల్లా, జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

108అంబులెన్సులో ప్రసవం

నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన రేణుక కు పురిటినొప్పులు రావడం తో కుటుంబసభ్యులు 108 కి సమాచారం ఇచ్చారు. చిన్నంబావి మండలంలోని 108 అంబులెన్సు లో పెబ్బేర్ ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గమధ్యలో ఆడబిడ్డకి జన్మనిచ్చిందని అంబులెన్సు సిబ్బంది టెక్నిషన్ శ్రీధర్, పైలట్ రాఘవేంద్ర తెలిపారు. అంబులెన్స్ లో సుఖ ప్రసవం కావడంతో కుటుంబ సభ్యులు అంబులెన్స్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

పెరిగినా.. భక్తుల తాకిడి

- పట్టించుకోని పాలకులు
- కాంగ్రెస్ ప్రజాపాలనలోనైనా సాధ్యమయ్యేనా

నవతెలంగాణ- పెబ్బేరు

భక్తుల కోరిన కోరికలు తీర్చే చింతలకుంట అంజన్న ఆలయ రహదారి బీటీకి నోచుకోవడం లేదు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎంతో ప్రసిద్ధి చెందిన ఆలయానికి భక్తుల తాకిడి అధికంగా ఉన్నప్పటికీ సౌకర్యాల కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ఇక్కడ ఆలయంలోని ఆంజనేయస్వామికి ఒక ప్రత్యేకత ఉంది. చింతలకుంట అంజన్నకు నైవేద్యంగా మాంసం పెట్టడం ఇక్కడ ఆచారం. ప్రతి ఏడాది సంక్రాంతి పండగ రోజు మూడు రోజుల పాటు ఇక్కడ ఉత్సవాలు బ్రహ్మాండంగా జరుగుతాయి. ఉమ్మడి జిల్లాతో పాటు సమీప ప్రాంతాల నుంచి వేలాది మంది ప్రజలు చింతలకుంట అంజన్నను దర్శించుకుంటారు. కోళ్ల పొట్టేళ్లతో భక్తులు కుటుంబ సభ్యులతో బంధువులతో వచ్చి దావత్‌లు చేసుకుంటారు. పాతపల్లి కొల్లాపూర్ ప్రధాన రహదారి నుంచి ఆలయానికి రెండు కిలో మీటర్ల దూరం ఉంటుంది. ఈ రోడ్డు ఆలయంతో పాటు రైతుల పంట పొలాలకు వెళ్లే దారి గుంతల మయం అయింది. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో గ్రామస్తులు ప్రజాప్రతినిధులు అప్పటి మంత్రి దృష్టికి తీసుకుపోయినప్పటికీ మంజూరు చేయలేకపోయారు. పచ్చటి వ్యవసాయ పొలాల్లో చెరువు కట్ట దగ్గర వెలసిన చింతలకుంట అంజన్న ఆలయానికి బీటీ రోడ్డు వేస్తే భక్తులకు వాహనదారులకు రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. చెరువు కట్ట సమీపంలో 10 లక్షల తో వేసిన కల్వర్టు నాసిరకంగా ఉందని, కల్వర్టు పూర్తిస్థాయిలో వేయకపోవడంతో చెరువు నీరు అలుగులో దాటుకొని వెళ్లాల్సిందే పని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలోనైనా చింతలకుంట అంజన్న రహదారి బీటీకి నోచుకుంటుందా అని భక్తులు , పాతపల్లి గ్రామస్తులు అంటున్నారు.



కల్వర్టు దగ్గర నీటిలో దాటుతున్న భక్తులు



చింతల కుంట అంజన్న



గత పాలకుల దృష్టికి తీసుకొచ్చిన ఫలితం లేదు..



కోరిన కోరికలు తీర్చే చింతలకుంట అంజన్న ఆలయ అభివృద్ధికి సాధ్యమైనంత వరకు కృషి చేశామని పాత పల్లి మాజీ సర్పంచ్ రవీందర్ నాయుడు పేర్కొన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో అప్పటి మంత్రి దృష్టికి బీటీ రోడ్డు వేయాలని పలుమార్లు తీసుకుపోయినప్పటికీ మంజూరు చేయలేదన్నారు. చెరువు దగ్గర వేసిన కల్వర్టు కూడా పూర్తిస్థాయిలో వేయకపోవడం నాసిరకం నిర్మాణాలతో వేశారని ఆరోపించారు. భక్తులు రైతులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత అధ్వానంగా ఉంటుంది. ఆలయానికి బీటీ రోడ్డు నిర్మాణం కోసం ప్రస్తుత ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి దృష్టికి తీసుకుపోయి బీటీ రోడ్డు నిర్మాణం చేపడుతామని పేర్కొన్నారు. ఆలయానికి బీటీ రోడ్డు తో పాటు తమ గ్రామ అభివృద్ధి కూడా ప్రజాపాలనలో పూర్తి చేస్తామని అన్నారు.

\- మాజీ సర్పంచ్ పీ రవీందర్‌నాయుడు



చెరుకు రైతు సమస్యలను పరిష్కరించాలి

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్

నవతెలంగాణ -ఆత్మకూరు

చెరుకు టన్నుకు రూ. 4 వేలు ఇవ్వాలని, చెరుకు రైతు సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ అన్నారు. తెలంగాణ చెరుకు రైతు సంఘం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో వర్తక సంఘం హాల్లో చెరుకు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ ముఖ్య వక్తగా హజరై ప్రసంగించారు. రాష్ట్రంలో 11 చెరుకు ఫ్యాక్టరీలకుగాను 9 ఫ్యాక్టరీలు నడవడం జరుగుతుందన్నారు. చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు టన్నుకు 4000 రూపాయలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా బోనస్ రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 ఇవ్వాలన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీలో 5600 ఎకరాలు రైతులు చెరుకు వేసుకుంటున్నారని గుర్తుచేశారు. కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ తణుకు 3366.80 పైసలు ఇస్తున్నారని తెలిపారు. 2014లో రాష్ట్ర వ్యాప్తంగా ఒక కోటి 50 లక్షల ఎకరాలు చెరుకు సాగు విస్తీర్ణం ఉండగా 30వేల సాగు విస్తీర్ణం తగ్గింది 2023-24 సీజన్లో 17 లక్షల ఇరవై నాలుగు వేల ఒక వంద 190 టన్నుల చెరుకు 9 ఫ్యాక్టరీల క్రెస్సింగ్ అయింది కాబట్టి రైతుల సమస్యలు రోడ్డు సమస్యలు వేరుపూరుగు సమస్య 14 రోజుల్లో చెరుకు రైతులకు డబ్బులు ఇవ్వాల్సింది పోయి రెండు నెలలు కావస్తుంది కాబట్టి రాబోయే కాలంలో చెరుకు రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటం ద్వారా పరిష్కరించుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేరుకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిఎస్ గోపి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జబ్బర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి, తెలంగాణ రైతు సంఘం కోశాధికారి బి వెంకటేష్, ఎస్ రాజు, వెంకట్ రాములు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

- 40 వసంతాల తర్వాత కలయిక
- గురువులకు సన్మానం



నవతెలంగాణ-పెబ్బేరు

గత 40 వసంతాల క్రితం ఒకే చోట కలిసి చదువుకున్నారు. అప్పటి పాఠశాల పరిస్థితులను వారి అనుబంధాలను నెమరు వేసుకునేందుకు ఒక వేదికను ఎంచుకున్నారు. ఆదివారం పెబ్బేరులోని సహారా ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. శ్రీరంగాపురం జెడ్పీహెచ్ఎస్ 1983- 84 సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు అందరూ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని 40 వసంతాలు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థుల అందరూ కలిసి అపూర్వ ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. రంగనాయక స్వామి సన్నిధిలో రంగనాయక స్వామిని దర్శనం చేసుకుని శ్రీరంగాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సందర్శించి, అనంతరం పెబ్బేరు సహారా ఫంక్షన్ హాల్లో పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు విద్యను బోధించిన గురువులను అందరిని ఆహ్వానించి పూలమాల, శాలువాతో పాటు జ్ఞాపికలు ఇచ్చి సన్మానించి వారికి పాదాభివందనాలు చేశారు.ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ చిన్ననాటి గుర్తులను గుర్తు చేసుకుంటూ కలవడం ఒక శుభ సూచకమని , అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఈ వివిధ హోదాలలో అత్యున్నతంగా అభివృద్ధి పథంలో ఉండి, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గురువులు అయినటువంటి శివన్న, సూర్యనారాయణ, బుచ్చన్న, వెంకటరామిరెడ్డి ,సూర్యనారాయణ, వరదరాజులు ,కృష్ణారెడ్డి ,గోపాల్ రెడ్డి, సుగుణబ్రహ్మం, రాఘవాచారి, రంగస్వామి , ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు అందరిని ఒక తాటిపైకి తీసుకువచ్చిన ఆర్ కురుమూర్తి అనిత లక్ష్మికి పూర్వ విద్యార్థులు అందరూ కలిసి వారికి ఘనంగా సన్మానించారు. దాదాపు క్లాసులో 70 మంది ఉండగా సమ్మేళనానికి 60 కి పైగా రావడం విశేషం . ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, తిరుపతయ్య గౌడు,ఎస్ వెంకటేష్ గౌడ్,దాకేష్ గౌడ్,హర్షవర్ధన్‌రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రామకృష్ణ, ఎం వెంకటయ్య యాదవ్, గోవిందు నాయుడు,అనిత ,లక్ష్మి ఉమాదేవి, వరలక్ష్మి కోటేశ్వరి, అనురాధ, ఆంజనేయులు, మహదేవ్, ఆంజనేయులు గౌడ్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఖాతాల్లో ..నగదు జమ చేయాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ జీ. వెంకటేశ్వర్లు





నవతెలంగాణ - వనపర్తి

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి ధాన్యం సేకరించిన తర్వాత వారికి వెంటనే రైతుల ఖాతాల్లోకి నగదు పడేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ. వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ఆదివారం శ్రీరంగాపురం, పుల్గర్ చర్ల గ్రామాల్లో ఐ.కే.పి, సహకార సంఘాల ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. ధాన్యం సేకరణ నిబంధనల ప్రకారం జరగాలన్నారు. తేమ, తాలు, చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులను సూచించారు.సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని అదేవిధంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. అకస్మాత్తుగా వచ్చే వర్షాల నుండి ధాన్యానికి రక్షణ కల్పించే విధంగా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

పెబ్బేరు : రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ. వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. ఆదివారం శ్రీరంగాపూర్, పుల్గచెర్ల, పెబ్బేరు మండలాల్లోని ఐ.కే.పీ, సహకార సంఘం ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను అదనపు కలక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. ధాన్యం తడచిపోకుండా టార్పలిన్‌లు కప్పి ఉంచాలని, ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ లో నమోదు చేయాలని తద్వారా రైతులకు సకాలంలో డబ్బులు జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేయండి

నవతెలంగాణ - పెబ్బేర్

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను పలోపేతం చేయాలని రాష్ట్ర టేస్కాబ్ అధ్యక్షుడు రవీందర్ రావుకు విన్నవించినట్లు డీసీసీబీ డైరెక్టర్ ఈ రంగారెడ్డి, పెబ్బేరు సింగిల్ విండో అధ్యక్షులు గౌని కోదండరామిరెడ్డి తెలిపారు. ఆదివారం హైదరాబాదులో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసినట్లు తెలిపారు. జిల్లాలో రైతులకు చేరువగా ఉండి వివిధ రకాల సేవలు అంది స్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను మరింత బలోపేతం చేసి క్షేత్రస్థాయిలో అన్నదాతలకు సేవలు అందించేందుకు ముందుకు వచ్చే విధంగా సహకార సంఘాలు కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ మాజీ మార్కెట్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, శివ ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వాచర్లకు 250 రోజుల పనిదినాలు కల్పించాలి

- రోజు కూలి రూ.600 ఇవ్వాలి
- ఈజీఎస్ వాచర్ల వనపర్తి జిల్లా కమిటీ

నవతెలంగాణ - పెబ్బేరు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా మొక్కల పెంపకంలో పది సంవత్సరాల నుంచి పనిచేస్తున్న వాచర్ల జిల్లా కమిటీ సమావేశం కంచి రావు పల్లి గ్రామంలో కమిటీ హాల్‌లో ఆదివారం జిల్లా కన్వీనర్ గౌరయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా గత పది సంవత్సరాల నుంచి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నర్సరీల పెంపకం, నాటిన చెట్ల సంరక్షణ చేస్తున్న వాచర్లకు ప్రత్యేకంగా జాబ్ కార్డులు లేకపోవడం మూలంగా వారు పని చేస్తున్న 100 రోజులు పూర్తి కాగా ఇతరులపై ఆధారపడి పని చేయడం మూలంగా చేసిన కష్టం చేతికి రాకపోగా ప్రతి వ్యక్తి చేసిన కష్టం వేలాది రూపాయలు చేతికందడం లేదని అన్నారు. అంతేగాకుండా పనిచేస్తున్న క్రమంలో ప్రమాదానికి గురైన రోజు నుంచి ఆ కూలి కోలుకునేంతవరకు హాజరు వేయాల్సి ఉన్నా, ప్రమాదపు డబ్బు రాకపోవడం మూలంగా సొంతగా అప్పులు చేసి ఆరోగ్యాన్ని చూయించుకుంటున్నారన్నారు. వాచర్లుగా పనిచేస్తున్న కూలీలకు సంవత్సరంకి 250 రోజుల పని దినాలు కల్పించాలని, ప్రభుత్వం ప్రత్యేకంగా జాబు కార్డు జారీ చేయాలని , వాచర్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ప్రమాదానికి గురైతే ఆరోగ్యం బాగుకై ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస సౌకర్యాల వస్తువుల రేట్లు తీవ్రంగా పెరుగుతున్న తరుణంలో వాచర్లుగా నిరంతరం పనిచేస్తున్న కూలీకి రోజు రూ.600లు ఇవ్వాలని, ఇట్టి డబ్బులను వారానికి ఒకసారి వారి వారి అకౌంట్లో జమ నిరంతరం కొనసాగింపు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కథలయ్య, మొగిలయ్య ,బాల పీరు, చెన్నమ్మ ,చింతలమ్మ, మన్నెమ్మ చక్కరయ్య ,నాగన్న, దస్తగిరి, ఆడెం లక్ష్మీ ,సవారన్న, నాగన్న తదితరులు పాల్గొన్నారు.



నిజాలను నిర్భయంగా రాయండి : ఎమ్మెల్యే

- ప్రభుత్వాలు చేస్తున్న మంచి పనిని ప్రజలకు వివరించాలి
- ప్రజల కోసమే నవతెలంగాణ పత్రిక పని చేస్తుంది



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

మీడియా మిత్రులు నిజాలను నిర్భయంగా రాయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రభుత్వాలు చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఖానాపూర్ గ్రామంలో నవ తెలంగాణ 2025 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవతెలంగాణ సమగ్ర దినపత్రిక ఒక సిద్ధాంతంతో ప్రజల కోసమే పనిచేస్తుందని కొనియాడారు. పత్రిక రంగంలో పనిచేస్తున్న మీడియా మిత్రులు ఒకేవైపు చూసి వార్తలు రాయకుండా రెండువైపులా చూసి వాస్తవాలను తెలుసుకొని వార్తలు రాయాలని ఆయన సూచించారు. తప్పుడు వార్తలు రాసి ఇతరులను ఇబ్బందులకు గురి చేయొద్దని అన్నారు. ఉన్నది ఉన్నట్లు రాసే విలేకరులకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని చెప్పారు. నవతెలంగాణ పత్రిక ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమని కొనియాడారు. ప్రస్తుతం సోషల్ మీడియా అధికంగా రావడంతో పత్రిక రంగం కొంత ఒడిదుడుకులకు గురి అవుతుందని అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు పత్రిక ద్వారా వివరించాలని కోరారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు సాగు, తాగు, విద్య ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నానని ఆయన తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేసి తీరుతుందని అన్నారు. నవతెలంగాణ దినపత్రికకు నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సోదరుడు వెంకట్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పడకండి వెంకటేష్, సురేష్, విద్యుత్ ఎంప్లాయిస్ 327 జిల్లా నాయకులు శ్రీనివాసరాజు, శ్రీధర్ చారి, కొమ్ము కృష్ణ, రాఘవేందర్ చారి, కేశవులు, శివ, నవతెలంగాణ ఉమ్మడి జిల్లా స్టాపర్ పరిపూర్ణం, కల్వకుర్తి రిపోర్టర్ నిరంజన్, శ్రీనివాసులు తదితరులున్నారు.

వడ్డేమాన్ గ్రామంలో బీసీ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ చైతన్య కమిటీ ఆధ్వర్యంలో వడ్డేమాన్ గ్రామ బీసీ కులాల సంఘాల నాయకులు ప్రజలు, యువకులు అందరి సమక్షంలో వడ్డేమాన్ గ్రామం బీసీ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి మండల నాయకులు రాజేందర్ గౌడ్ వెంకటస్వామి బీసీ కమిటీ కన్వీనర్ రఘు బాబు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఆలోచన విధానాలను మనం పాటించాలని అన్నారు. అదేవిధంగా పూలేను ఆదర్శంగా తీసుకొని గ్రామ గ్రామనా మనమందరం చైతన్యం అయ్యి అందరూ ఒక తాటిపైకి వచ్చి రాజకీయంగా ఎదిగి రాజాధికారం దిశగా ప్రయనించాలని వారు కోరారు. అదేవిధంగా జనవరి 3వ తారీకున మహాత్మ సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమాని మండల కేంద్రంలో బహుజనులు అందరూ ఏకమై సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని వారు అన్నారు. కార్యక్రమంలో నంది వడ్డేమాన్ గ్రామ అధ్యక్షులు కడారి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి ఆస్కాని రమేష్, కోశాధికారి వంగ దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షులు యాదయ్య శ్రీరాములు, కాశీం, కార్యదర్శులు కసరి చిన్నయ్య, జనగి చిన్నయ్య తదితరులను ఎన్నుకున్నారు.

జర్నలిస్టు కుటుంబానికి అండగా స్నేహితులు



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన మెట్రో దినపత్రిక జర్నలిస్టు శ్రీరాములు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. వెల్దండ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శ్రీరాములుతో కలిసి చదువుకున్న తోటి స్నేహితులు ఆదివారం శ్రీరాములు కుటుంబాన్ని పరామర్శి ఓదార్చారు. అనంతరం వారు సమకూర్చిన రూ.40 వేల ఆర్థిక సహాయాన్ని శ్రీరాములు కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో ఏ ఆపద వచ్చిన అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మట్ట చంద్రశేఖర్ గౌడ్, బిక్కుమాండ్ల శ్రీనివాసులు, చిమ్ముల అల్వాల్ రెడ్డి, తుంగ కుమార్, పందెం కృష్ణారెడ్డి, గంగధారి మల్లేష్, బాలమణి, సరిత, నాగమణి, వెంకటమ్మ తదితరులు ఉన్నారు.

లక్ష్మణ్ నాయక్ కుటుంబానికి అండగా అనిల్ రెడ్డి

- కాంగ్రెస్ మండల నాయకులు



నవతెలంగాణ - ఊరుకొండ

గుండెపోటుతో హఠాన్మరణం చెందిన పాత్లవత్ లక్ష్మణ్ నాయక్ కుటుంబానికి జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి తన వంతు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. ఆదివారం ఊరుకొండ మండలం రాచాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కాల్య తండాకు చెందిన పత్లవత్ లక్ష్మణ్ నాయక్(40) గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న జనహృదయనేత, జకినాలపల్లి మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ నాయకులు తలసాని అనిల్ రెడ్డి తన వంతు సహాయంగా మృతుని కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో పిఎసిఎస డైరెక్టర్ వెంకటయ్య, నరేష్ యాదవ్, నరసింహ, రాజు, మల్లేష్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు భరోసా

నవతెలంగాణ-ఊట్కూర్

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు భరోసా అని మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మండల పరిధిలోని ఓబ్లాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారుడైన చిన్న ఆశప్పకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకృష్ణారెడ్డి, ఊట్కూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, ఓబ్లాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ గౌడ్ తోపాటు లబ్ధిదారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసిన యూనియన్ నాయకులు



నవతెలంగాణ-కల్వకుర్తి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని విద్యుత్ ఎంప్లాయిస్ 327 యూనియన్ నాయకులు ఆదివారం ఖానాపూర్ గ్రామంలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూనియన్ డైరీకి సంబంధించిన కరపత్రాలను ఎమ్మెల్యేకు అందజేశారు. ఐఎన్‌టీయూసీ అనుబంధ సంఘమైన 327 యూనియన్‌ను నియోజకవర్గంలో మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై వారు చర్చించారు. అనంతరం విద్యుత్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో యూనియన్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రాజు, శ్రీధర్ చారి, కొమ్ము కృష్ణ, రాఘవేందర్ చారి, కేశవులు, శివ, శ్రీనివాసులు తదితరులున్నారు.

ప్రధానోపాధ్యాయుడుపై దౌర్జన్యం చేసిన..

దుండగులను కఠినంగా శిక్షించాలి

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరశురాములు
- దాడి చేసిన దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలి



నవతెలంగాణ-కల్వకుర్తి

రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే.రాములుపై అయ్యప్ప మాల వేసుకున్న ఎనిమిదో తరగతి విద్యార్థికి కాలు తాకిందనే నెపంతో విధి నిర్వహణలో ఉన్న దళిత ప్రధానోపాధ్యాయుడిపై 50 మంది మతోన్మాద దుండగులు మూక దాడి చేసి కులం పేరుతో దూషించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరుశరాములు డిమాండ్ చేశారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సంఘటనను కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. డిసెంబర్ 21న పాఠశాల ఆవరణలో విద్యార్థులందరినీ కూర్చోబెట్టి పాఠ్యాంశం బోధిస్తున్న సందర్భంలో అక్కడికి ఇక్కడికి తిరగటం వల్ల 8వ తరగతి చదువుతున్న అరుణ్ అనే విద్యార్థి అయ్యప్ప మాల వేసుకుని కూర్చున్నాడు. అతనికి చూడక కాలు తాకడంతో కుటుంబ సభ్యులు మిగతా అయ్యప్ప స్వామి మాల వేసుకున్న వారికి విద్యార్థి సమాచారం అందించడంతో డిసెంబర్ 23న పాఠశాల పైకి ఒకేసారి అయ్యప్ప మాలలు వేసుకుని మరి కొంత మంది సివిల్ డ్రెస్‌లో ఉన్న మొత్తం 50మంది జై శ్రీరామ్.. జై అయ్యప్ప అనుకుంటూ ప్రధానోపాధ్యాయుడుపై దౌర్జన్యానికి పాల్పడ్డారని చెప్పారు. పాఠశాల ఉపాధ్యాయులు ఎంత మేరకు నచ్చ చెప్పిన వినకుండా సభ్య సమాజం తలదించుకునేలా ప్రధానోపాధ్యాయుడుచే విద్యార్థి కాళ్ల మొక్కించారని, ఇది మతోన్మాదులు, మనువాదులు చేసిన దుశ్చర్య అన్నారు. ఆచార్య దేవోభవ అని కొలిచే వారికి ఉన్మాదం తలకెక్కిందన్నారు. తండ్రి కొడుకు కాళ్ల మొక్కడం ఎక్కడైనా చూసామా అని వారు ప్రశ్నించారు. కాళ్ల మొక్కించే టైంలో కులం పేరుతో దూషించడమే కాకుండా దౌర్జన్యానికి పాల్పడ్డారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా దానిని వెనక్కి తీసుకోవాలని హెచ్‌ఎంను మానసిక ఒత్తిడి చేసి భయభ్రాంతులకు గురి చేశారని చెప్పారు. విధి నిర్వహణలో ఉన్న దళిత ప్రధానోపాధ్యాయుడిపై ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై వీడియో ఫుటేజ్ ఆధారంగా తక్షణమే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జోక్యం చేసుకొని వారిపై చర్యలు తీసుకోవాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాగర్‌కర్నూలు జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. ఆధునిక సమాజంలో ఇలాంటి ఆటవిక చర్యలను ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు పౌర సమాజం ఖండించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె జగన్, మండల అధ్యక్షులు నారిమల్ల కురుమయ్య, నాయకులు విజయ్, ఎస్పీ పరశురాములు, నిరంజన్, ఎల్లమ్మ, స్వర్ణ, నందిని తదితరులున్నారు.

రేపు ఆశా వర్కర్ల రాష్ట్ర బస్సు జాత ముగింపు సభ



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

ఆశా వర్కర్ల రాష్ట్ర బస్సు జాత ముగింపు సభ ఈనెల 31న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరగబోతుంది. ఈ సభను జయప్రదం చేయాలని ఆశ వర్కర్ల యూనియన్ నాగర్‌కర్నూల్ జిల్లా నాయకురాలు ఆశా వర్కర్లకు పిలుపునిచ్చారు. ఆదివారం కొల్లాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణంలో ఆశా వర్కర్ల సమావేశం గౌరమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్ర బస్సు యాత్ర ఈనెల 15 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా తిరుగుతూ ఆశాల సమస్యల పరిష్కారం కోసం ఆషాలను చైతన్యం చేస్తూ ఈ జాత రాష్ట్రంలో నలుమూలల తిరగడం జరుగుతుంది. ఈ జాత ఈనెల 31న జరిగే ముగింపు సభకు ఆశా వర్కర్లందరూ పెద్ద సంఖ్యలో రావాలని ఆమె పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశాలతో పని చేయించుకునే డబ్బులు ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్, హర్యానా, మహారాష్ట్రలలో ఇస్తున్నట్లు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశా వర్కర్లు పనిచేస్తున్నారు. గత 30 సంవత్సరాల నుంచి కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ గత 20 సంవత్సరాల నుంచి ఆశాలు ఎన్‌హెచ్‌ఎం స్కీముల్లో భాగంగా పనిచేస్తున్నారు. కరోనా లాంటి మహమ్మారి కాలంలో కూడా ముందు వరుసలో ఉండి ప్రజలకు సేవలు అందించారు. డబ్ల్యూహెచ్ఓ ఆశా వర్కర్లకు గ్లోబల్ హెల్త్ లీడర్స్ అవార్డును కూడా అందించింది. అయినా కూడా కేంద్ర ప్రభుత్వం ఆశాలను నేటికీ గుర్తించడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించి, లెప్రసి సర్వే డబ్బులను వెంటనే చెల్లించి, పనికి తగ్గ పారితోషకం కాకుండా కనీస వేతనాలు అమలు చేసి, నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంజుల, ఒకులా దేవి, మల్లికాంత, రాధా, అనిత, అరుణ, రేణుక, నీలమ్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మినుముల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

- సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి పి.రవి



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలో మినుముల కొనుగోల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి పి.రవి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో మినుములు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో మండల పరిధిలోని పలు గ్రామాల రైతులు మినుములు కొనుగోలు కేంద్రంలో విక్రయించుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. కాబట్టి అధికారులు మండల కేంద్రంలో మినుములు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి దళారుల నుంచి విముక్తి కలిగించాలన్నారు.

మాజీ ఎమ్మెల్యే మర్రికి.. మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ పరామర్శ



నవతెలంగాణ-తిమ్మాజీపేట

నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి తండ్రి జంగిరెడ్డి పది రోజుల క్రితం మరణించడంతో పలువురు పరామర్శించారు. ఆదివారం మండలంలోని నేరేళ్లపల్లి గ్రామానికి మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదన చారి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మర్రి జంగి రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మండల అధ్యక్షులు జోగు ప్రదీప్, రాందేవ్ రెడ్డి తదితరులున్నారు.

- 25 ఏళ్ల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పూర్వ విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-అచ్చంపేట

జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1998-99 పదో తరగతి చదువుకున్న బ్యాచ్ పూర్వ విద్యార్థుల తమ 25ఏళ్ల సిల్వర్ జూబ్లీ వేడుకలను ఉప్పునుంతల మండల కేంద్రంలోని కొత్త యశోద ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. మొదట వారి బ్యాచ్‌లో చనిపోయిన మిత్రుల చిత్ర పటాలకు పూలమాలవసి, వాళ్ళ ఆత్మ శాంతించాలని నివాళులు అర్పించారు. గడచిన గతాన్ని, మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఆహ్వానించి సన్మానించారు. ఒక్కొక్కరు తాను, తన కుటుంబ సభ్యుల వివరాలను తెలియజేస్తూ ప్రస్తుతం వారు చేస్తున్న వృత్తిని పరిచయం చేసుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కుర్చీ ఆటా, చిత్రలహరి అంత్యక్షరి, ఆటలాడుతూ సంతోషంగా గడిపారు. భవిష్యత్తు కాలంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మిత్రులను ఆదుకోవడానికి, అదేవిధంగా వివిధ కారణాలతో చనిపోయిన కుటుంబాలను ఆదుకోవడానికి ప్రత్యేకంగా ఆర్థిక నిధి ఏర్పాటు చేసి, వచ్చిన నిధిని బ్యాంకులో డిపాజిట్ చేసి, భవిష్యత్తులో మిత్ర కుటుంబాలను ఆదుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని బాధ్యతతో నిర్వహించిన తోటి మిత్రులను సన్మానించుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాశన్న, హనుమత్ రెడ్డి, ఇస్రత్ బేగం, సత్యపాల్ రెడ్డి, సత్యనారాయణ, పూర్వ విద్యార్థులు అరుణ, కవిత, సౌజన్య విజిత, అనిత, బాలస్వామి, విష్ణువర్ధన్ యాదవ్, కాలూరి శ్రీను, ఎం.తిరుపతయ్య, వెంకట్రాములు, వెంకటయ్య గౌడ్, కే.మల్లేష్, భీమేశ్వర చారి, ఈ.శ్రీను, తదితరులు ఉన్నారు.

జ్ఞాన సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం

- సీనియర్స్ స్వేరో దుబ్బ నాగేష్



నవతెలంగాణ-కల్వకుర్తి

జ్ఞాన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీనియర్స్ స్వేరో దుబ్బ నాగేష్ అన్నారు. ఆదివారం ఆర్ అండ్ బీ అతిథి గృహంలో నాగర్‌కర్నూలు జిల్లా స్వేరో ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీనియర్స్ స్వేరోస్ దుబ్బ నాగేష్, ఎదిరి మల్లేష్, రామకృష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే జనవరి 3న పరకాలలో జరిగే మాత సావిత్రిబాయి పూలే జయంతిని విజయవంతం చేసేందుకు జిల్లాలోని స్వేరోస్ అందరు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. అక్షరం, ఆర్థికం, ఆరోగ్యం అనే ప్రధాన లక్ష్యాలతో స్వేరో ఆర్గనైజేషన్ ముందుకు సాగుతుందని వారు పేర్కొన్నారు. సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ జ్ఞాన సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానానికి ఆశయానికి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఉపాధ్యక్షులు వడ్డేమాన్ మోహన్ కుమార్, జిల్లా సోషల్ మీడియా కమాండర్ సంపత్ కుమార్, సీనియర్ స్వేరోస్ నాయకులు పోలే, శేఖర్, పదర మండల ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వ గురువు మహాత్మా గాంధీ



నవతెలంగాణ-తిమ్మాజిపేట

విశ్రాంత విద్యా శాఖాధికారి డాక్టర్ విజయకుమార్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో చేపట్టిన 100 రోజులు 1000 కి.మీ. బాపు బాటలో సత్యశోధన పాదయాత్ర 89వ రోజు తిమ్మాజిపేట చేరిన సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఎందరో మహనీయులు తెలిపిన శాంతి, అహింసా మార్గాన్ని తిరిగి ప్రపంచానికి పరిచయం చేసిన యుగపురుషుడు మహాత్మా గాంధీ అని అన్నారు. నేడు ప్రపంచమంతా ఆయన చూపిన బాటలో నడవడానికి ప్రయత్నం చేస్తున్నాయని, కానీ మన దేశంలోనే వారి సిద్ధాంతాలు నిరాదరణ గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఘర్షణతో ఏ సమస్య పరిష్కారం కాదని శాంతియుత మార్గంలో ఎటువంటి జటిల సమస్యనైనా ఎదుర్కోవచ్చుని మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి చూపిన ఆదర్శవంతుడు గాంధీ అని ఆయన అన్నారు. మన తెలంగాణ రాష్ట్ర సాధనకూడా అదే మార్గంలో సాధించుకున్నామని అన్నారు. నేటి సమాజానికి గాంధీ సూచించిన సత్యం, అహింసా, స్వదేశీ సూత్రాలు ఆచరణీయమని, యువత మత్తుమందు భారిన పడి అనారోగ్యానికి గురికావడమే కాకుండా ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారన్నారు. అలా కాకుండా తల్లిదండ్రులు కూడా శ్రద్ధ చూపించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గాంధీ స్మారక నిధి ప్రతినిధి జి.మురళీధర్ రావు, రజాక్‌తో పాటు మాజీ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, స్వామి, దాచేపల్లి వేణు, సాయిశంకర్, సైఫ్, ప్రవీణ్, ముద్దం యశ్వంత్, మాన్యనాయక్, టైగర్ నర్సింహ, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి మృతి.. కేసు నమోదు

నవతెలంగాణ - తెలకపల్లి

ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ బి.నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన రెడ్డపాకులు నిరంజన్(50) గత 15 సంవత్సరాల నుంచి భార్యాభర్తలకు గొడవలు రావడం వల్ల భార్య అలివేలు మహబూబ్‌నగర్‌లో నివాసం ఉంటుందని మృతుడు నిరంజన్ గ్రామంలో ఒక్కడే ఒంటరిగా జీవిస్తూ తాగుడుకు బానిసై జీవితంపై విరక్తి చెంది ఆదివారం ఉదయం తన ఇంట్లో ఉరి పెట్టుకొని మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి అక్క నోముల రేవతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

అథ్లెటిక్స్‌లో సత్తా చాటిన విద్యార్థిని

- అభినందించిన ఎంఈఓ, పీడీ



నవతెలంగాణ-ఊరుకొండ

జిల్లాస్థాయిలో నిర్వహించిన స్టేట్ లెవెల్ ముఖ్యమంత్రి కప్ అథ్లెటిక్స్ సబ్ జూనియర్స్‌లో ఊరుకొండ పేట ఉన్నత పాఠశాల విద్యార్థిని మాధవి సత్తా చాటి స్టేట్ లెవెల్ ముఖ్యమంత్రి కప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ జగన్ తెలిపారు. ఆదివారం ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న మాధవి అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి ముఖ్యమంత్రి కప్ అథ్లెటిక్స్ సబ్ జూనియర్ పోటీలకు ఎంపికైన మాధవిని పాఠశాల పీడీ జగన్, ఎంఈఓ మురళిలు అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

మైసమ్మ దేవతకు మొక్కులు తీర్చుకున్న భక్తులు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నాయనోనిపల్లి గ్రామ శివారులో వెలసిన మైసమ్మ దేవత జాతరకు ఆదివారం చుట్టుపక్కల గ్రామాల నుంచే కాక, హైదరాబాద్, అచ్చంపేట, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, వనపర్తి, కల్వకుర్తి, హైదరాబాద్, గద్వాల జోగులాంబ పట్టణాల నుంచే కాక కర్నూలు జిల్లాలోని ఆత్మకూర్ నుంచి కూడా భక్తులు మైసమ్మ దేవతలను దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. హుండీ 99,708 రూపాయలు, టికెట్ ద్వారా వచ్చిన ఆదాయం 45వేల 705 రూపాయలు వచ్చినట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ బుడుగు శ్రీనివాసులు, ఆలయ ఈవో రామశర్మలు తెలిపారు.

ఆర్పీలకు కనీస వేతనం అమలు చేయాలి

- రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు రమ



నవతెలంగాణ - నారాయణపేట

పట్టణ పేదరిక నిర్మూలన పథకంలో పని చేస్తున్న మెప్మా రిసోర్స్ పర్సన్ (ఆర్పీ) లకు కనీస వేతనం జీఓ నంబర్ 60 ప్రకారం... రూ. 18,500 ఇవ్వాలని, ఆ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు రమ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మోడ్రన్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఆర్పీల జిల్లా సదస్సుకు ముఖ్యవక్తగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వం అనేక సర్వేలను ఆర్పీలకు అప్పజెప్పి పని తీసుకుంటున్నారు. కానీ శ్రమకు తగ్గ వేతనం ఇవ్వడం లేదని విమర్శించారు. ఇచ్చే 6 వేల అరకొర వేతనం 7 నుంచి 9 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్పీ చేస్తున్న శ్రమకు ఇచ్చే వేతనం కూడా ఆర్పీల ఖాతాలో వేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలన అంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పరిష్క రించాలన్నారు. యూనిఫారం, ప్రమాద భీమ సౌకర్యం కల్పించాలన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ. వెంకట్రామరెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్‌రామ్‌లు ఆర్ పీల వెట్టి చాకిరి తగ్గించాలని, జీతాలు రూ.18,500 చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పీల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సౌభాగ్య, కోస్గి మున్సిపల్ ఆర్పి లు యూనియన్ రాధ,మక్తల్ యూనియన్ అధ్యక్షులు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వందశాతం సర్వే పూర్తి చేయాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవ తెలంగాణ - మరికల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగిరం చేసి జిల్లాలో వందశాతం పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. ఆదివారం మరికల్ మండలంలోని అప్పపల్లి, మరికల్ పట్టణ ం లోని దత్తాత్రేయ కాలనీలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మరికల్ మండలం అప్పం పల్లిలో సర్వే సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. మండలం మొత్తానికి సర్వే ఎంత శాతం నమోదైందని ప్రశ్నించగా 61 శాతం నమోదు అయినట్లు ఎంపీడీఓ కొండన్న కలెక్టర్‌కు వివరించారు. సర్వేను ఈ రెండు రోజుల్లో ఇంకా వేగంగా చేపట్టాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. అనంతరం కలెక్టర్ మరికల్ పట్టణంలోని దత్తాత్రేయ కాలనీకి వెళ్లి అక్కడ జరుగుతున్న సర్వే తీరును పరిశీ లించారు. యాప్‌లో ఏమైనా సమస్యలు వస్తున్నాయా ? అని అడిగారు. యాప్ లోని కాలాంశాల ప్రకారం వివరాలను నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. నెలాఖరు నాటికి వంద శాతం సర్వే పూర్తి కావాలని ఆదేశి ంచారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న నిత్యావసర వస్తూవుల ధరలు

- ఇబ్బందుల్లో పేద, మధ్యతరగతి ప్రజలు
- అమ్మహస్తం పథకాన్ని ప్రారంభించాలని వేడుకోలు

నవ తెలంగాణ - ఊట్కూర్



పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. ఈ తరుణంలో గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన అమ్మహస్తం పథకం గుర్తు చేసుకుంటున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మ హస్తం పథకంపై ప్రజలు ఒకసారి గుర్తు చేసుకుని మరోసారి ఈ పథకానికి అమలు చేస్తే బాగుం టుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకా శానికి అంటుతున్న నేపథ్యంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు కేవలం రూ.185 రూపాయలకే తొమ్మిది రకాల నిత్యావసర సరుకులు ఇవ్వా లని ఉద్దేశంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి హాయంలో 2013లో కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మహస్తం పథకాన్ని ప్రారం భించి ందని పేర్కొన్నారు. చౌకధర దుకాణాల్లో తెల్ల రేషన్ కార్డులు లబ్ధిదా రులకు తక్కువ ధరకే 9 రకాల నిత్యావసర వస్తువులు ఇవ్వాలని ఉద్దేశంతో అప్పటి కాం గ్రెస్ ప్రభుత్వం అమ్మ హస్తం పథకం ప్రారంభిందన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఉండడంతో ప్రజలు మరోసారి 9 రకాలైన కందిపప్పు , పామాయిల్ , గోధుమపిండి , గోధుమలు, చక్కెర , ఉప్పు , మిర్చిపౌడర్ , చింతపండు , పసుపు తదితర వస్తువులు తక్కు వ ధరలకు చౌకధర దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులకు సరఫరా చేయాలని మం డల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. మండలంలో 26 చౌక ధర దుకాణాలు ఉ న్నాయి. వీటిలో దాదాపు 13 వేల 300 రేషన్ కార్డుదారులు ఉన్నారు. ప్రస్తు తం మార్కెట్లో ఏ నిత్యావసర వస్తువులు ధరలు ఎక్కువ కొనాలన్నా ఇబ్బం దికరంగా మారింది. పాత పథకానికి మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు చేయాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

నూతన కార్డులు ఇవ్వాలి..

పెరిగిన జనాభా ప్రతిపాదన నూతన కార్డులు జారీ చేయాలని, అర్హులైన నిరుపేద కుటుంబాలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. రేషన్ కార్డులు ఎప్పుడు వస్తాయో తాము సంక్షేమ పథకాలకు ఎప్పుడు అర్హులు అవుతామో అని రేషన్ కార్డులు అందక సంవత్సరాల తరబడి ఎదురుచూసే పరిస్థితి నెలకొన్నది . త్వరలో నూతన రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించడంతో మండల ప్రజలు నూతన రేషన్ కార్డుల మంజూరు కోసం నిరుపేదలు ఎదురుచూస్తున్నారు.

ఓపెన్ స్కూల్ తనిఖీ



నవతెలంగాణ - మరికల్

తెలంగాణ ఓపెన్ స్కూల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ జీ. దామోదర్ రెడ్డి ఆదివారం మండలకేంద్రంలోని ఓపెన్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. స్థానిక వెంకట సాయి హైస్కూల్‌లో ఓపెన్ స్కూల్లో జరుగుతున్న తరగతులను రాష్ట్ర కోఆర్డినేటర్ జీ. దామోదర్‌రెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కో ఆర్డినేటర్ శివయ్య, నారాయణపేట జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసులు, మరికల్లో జరుగుతున్న ఓపెన్‌స్కూల్ తరగతులను తనిఖీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా తెలంగాణ ఓపెన్ స్కూల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ అవశ్యకతపై విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్క విద్యార్థి తప్పని సరిగా 30 పీసీపీ క్లాసులు గాను ఖచ్చితంగా 24 పీసీపీ క్లాసులు హాజరు శాతం ఉండాలని అన్నారు. అనంతరం విద్యార్థుల రిజిస్టర్ , ఉపాధ్యాయుల రిజిస్టర్ ,విద్యార్థుల అసైన్మెంట్ రిజిస్టర్లు, పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్ విద్యార్థులు, విద్యను మధ్యన ఆపివేసిన విద్యా ర్థులు ,విద్యార్థినీలు ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ ద్వారా సద్వినియోగం చేసు కోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఓపెన్ టెన్త్, ఇంటర్‌లలో ప్రవేశం పొందవచ్చని తెలి పారు. అనంతరం విద్యలో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శ్రీ వెంకటసాయి సెంటర్కు కో ఆర్డినేట్ కే చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మూడు నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం

- అఖిల భారత యునైటెడ్ కిసాన్

నవతెలంగాణ - నారాయణపేట

మోడీ పాలనలోని మూడు నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా చారిత్రాత్మక రైతు ఉద్యమంలో ప్రముఖ నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లే వాల్ తీవ్రమైన ఆందోళనకర ఆరోగ్య పరిస్థితిపై అఖిల భారత యునైటెడ్ కిసాన్ సభ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. 26 నవంబర్ 2024 నుండి శంభు సరిహద్దులో ఆమరణ నిరాహార దీక్ష జగ్జిత్ సింగ్ దల్లె వాల్ చేయుచున్నారన్నారు. పంటలకు కనీస మద్దతు ధర, రైతు రుణాల మాఫీ తో సహా రైతాంగం యొక్క న్యాయమైన, చట్టబద్ధమైన డిమాండ్లను ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడీ చేస్తూ నిరసన ఆమరణ దీక్ష చేయుచున్నారు. అఖిల భారత యునైటెడ్ కిసాన్ సభ మిస్టర్ అర్థవంతమైన చర్చకు కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తోంది. దల్లే వాల్ కష్టపడుతున్న భాగస్వాములు. జగ్జీత్ సింగ్ దల్లే వాల్ యొక్క విలువైన జీవితాన్ని రక్షించడానికి ఏకైక మార్గం. మోదీ పాలనలోని మొండి వైఖరికి వ్యతిరేకంగా గళం విప్పాలని అఖిల భారత ఐక్య కిసాన్ సభ రైతాంగం, భారత ప్రజలకు మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తోంది.

స్థానికులకు ఉపాధి కల్పించాలి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల మండలంలోని పూడూరు దగ్గర ఉన్న గోదాంలలో పని కల్పిస్తామని పూడూరు, ఎర్రవల్లి, జమ్మిచేడు, మేలచెరువు, జంగంపల్లి, కొండపల్లి తదితర గ్రామాలలో దాదాపు 600 మందికి పైగా రూ.40 వేల నుంచి రూ.లక్ష దాకా స్థానిక గోదాంలు ప్రారంభమవుతే అందరికీ పని కల్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేశారని, ప్రస్తుతం వీరికి కాకుండా వేరే రాష్ట్రానికి సంబంధించిన వారికి ఉపాధి కల్పించారని అన్నారు. వెంటనే స్థానికులకు ఉపాధి కల్పించాలని కోరారు. త్వరలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో 600 మంది కార్మికులతో సమా వేశం ఏర్పాటు చేసి వారి ఐక్యతతో ఉండేలా యూనియన్ ఏర్పాటు చేయాలని , వారి సమస్యలు పరిష్కారం చేసుకో వడానికి పోరాడతారని అన్నారు. అనేక రాజకీయ కుట్రలతో ఇన్ని సంవత్సరాలు గోదాములను నడవకుండా చేశారని, ప్రస్తుతం అన్ని సమస్యలను పరి ష్కారం చేసుకొని చట్ట బద్దంగా ప్రారంభమైన గోదాంను కొంతమంది కుట్రతో అడ్డు కునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. న్యాయపరంగా సక్రమంగా ఉన్నప్పుడు ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నిం చారు. ప్రత్యక్షంగా,పరోక్షంగా రెండు వేల కుటు ంబాలకు ఉపాధి లభిస్తుందని, అట్లాంటి గోదాంను కేవలం రాజకీయ కుట్రతో అడ్డుకోవడం తగదని అన్నారు. గతంలో స్థానిక గ్రామాలకు చెందిన కార్మికులు అనేక రకాలుగా ఇబ్బందులు పడి ఇక్కడ గోదాం వస్తే మాకు పని కలుగు తుందని ఆశతో డబ్బులు కట్టి 14 సంవత్సరాలు కావస్తున్న తమకు ఉపాధి లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారని అన్నారు. త్వరలో కార్మికులతో పాటు రవాణాకు చెందిన అసో సియేషన్ వారితో కూడా సమావేశాన్ని ఏర్పా టు చేసి వీరికి ఉపాధి కల్పించేలా యాజమాన్యంపై ఒత్తిడీ తీసుకొస్తామని అన్నారు. జిల్లాలోనే అత్యధికంగా ఉపాధి కల్పించే ఈ గోదాంలను కాపాడుకోవాల్సిన బాధ్యత స్థానికులకు



ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి కన్వీనర్ బుచ్చిబాబుతో పాటు కార్మికులు ఎర్రవల్లి బాలరాజు, రాముడు, పూడూరు బాబు, మేల చె రువు దేవకుమార్,పుదూరు ధోని , నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు విష్ణు, ప్రేమ్ రాజ్, రంగస్వామి, చిన్న రాముడు,లక్ష్మన్న,సర్వేశ్,రమేష్,భూపతి,సర్వేశ్ పాల్గొన్నారు.

వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలి

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



ప్రభుత్వ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువపల్లయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మానవపాడు మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆయన సందర్శించి పలు సమ స్యలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా నాణ్య మైన భోజనం పెడుతున్నారా..? వసతులు ఎట్లు న్నా యని, సమస్యల గురించి విద్యార్థులతో అడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ మాట్లాడుతూ దాదాపు అన్ని వసతి గృహా లలో ఆర్ఓ ప్లాంట్లు రిపేర్‌లో ఉండి మూలకు పడి ఉన్న వాటిని తక్షణమే రిపేర్ చేయించి విద్యా ర్థులకు నీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఎస్సీ బాలుర వసతి గృహాలలో పడుకోవడానికి బెడ్స్ లేక ఖా ళీ మంచాల పైన పడుకుంటున్నారన్నారు. తక్షణమే బెడ్స్‌ను అందజేయాలన్నారు. అదేవిధంగా వసతి గృహం చు ట్టూ పందులు స్వైర విహారం చేస్తుం డడంతో విద్యా ర్థులకు జబ్బులు వచ్చే పరిస్థితి దాపు రించింది. తక్షణమే పందులను తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు చలి కోట్లు, షూస్, డ్రెస్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాత్రూంలో లెట్రిన్లు , పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా చర్య లు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో వార్డెన్ పుష్పలత, బీఆర్ఎస్వీ నాయకులు మాధవ్, పరుశరాముడు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి గ్రామంలో కీ.శే. మెతుకు ఆంజనేయులు జ్ఞాపకార్థం వారి కుమారుడు పీఎస్ సునంద హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. ప్రసాద్ శెట్టి నిర్వహించిన క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణపేట జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. ప్రసాద్ శెట్టి మాట్లాడుతూ సొంత గ్రామంలో ఇలాంటి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా గర్వకారణంగా ఉందని అన్నారు. ఈ రకమైన ఆటల ద్వారా యువకులకు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని ఇస్తాయని, తమ ప్రాంత ప్రజలకు ఏరకమైన అవసరం వచ్చిన తాను ముందుంటానని తెలిపారు. శివకుమార్‌రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకాలను గుర్తు చేసు కుంటూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయమని అ న్నారు. ఈ టోర్నమెంట్‌లో మొదటి బహు మతి గెలుపొందిన బాపన్ పల్లి హను మాన్ వారియర్స్ జట్టుకు ట్రోఫీతో పాటు రూ.50 వేలు , రెండవ బహుమతిగా గెలుపొందిన మద్దెల్ బీడు చెర్రీ 11 జట్టుకు ట్రోఫీ తోపాటు రూ.30 వేలు



అందజేశారు. ఈ ప్రాంత యువకులకు రాష్ట్ర స్థాయిలో కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తామని శివకుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శివారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప, దామర్ గిద్ద ఎస్సై రాజు, ఏఎంసీ డైరెక్టర్ నర్సప్ప, నాయకులు బాల్ రెడ్డి, మంగు శ్రీనివాస్, శరన్ నాయక్, నారాయణ, మ్యాకలి హన్మంతు, సాలే శ్రీనివాస్, లక్ష్మణ్, క్యాతన్‌పల్లి గ్రామ పరిసర గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

ఎంఐఎం బలోపేతానికి కృషి చేయాలి : ఎంఐఎం నాయకులు

నవ తెలంగాణ- ఊట్కూర్

ఎంఐఎం పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఎంఐఎం ఎన్నికల నిర్వహకులు అబ్దుల్ సమాద్, బిన్ అబు దాస్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జాబీర్ బీన్ సైదు, నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఖాదర్ మైసూర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఎంఐఎం మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సం క్షేమ పథకాలు అర్హులకు అందజేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నాయకులు కార్యకర్తలు ఎప్పుడూ ముందుండి నిరంతరం పోరా డాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంఐఎం పార్టీ పనిచేస్తుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలుపు లక్ష్యంగా కృషి సూచించారు .

మండల అధ్యక్షులుగా రహమతుల్లా..

ఎంఐఎం మండల అధ్యక్షులుగా అబ్దుల్ రహమాన్, కార్యదర్శిగా రహమతుల్లా, ఉపాధ్య క్షులుగా ఖాజా హుస్సేన్, కోశాధికారిగా చాంది ఆసిఫ్, ఊట్కూర్ పట్టణ అధ్యక్షులుగా మమ్మద్ ఇస్మా యిల్, ప్రధాన కార్యదర్శిగా ముజాహిద్ లతోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకొని నూతన కమిటీ సభ్యులను



ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రహమతుల్లా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ పెద్దలు మండల అధ్యక్ష లుగా ఎన్నుకోవడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు ప్రజల సమస్యలు గుర్తించి వాటి పరిష్కా రం కోసం తన వంతు కృషి చేయడం జరుగు తుందన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యక ర్తలు తాహేర్ మమ్మద్ ఇస్మాయిల్, ఒకర్ యూనస్, రఫీ, అస్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఏఎస్ఐ

నవ తెలంగాణ - నారాయణపేట

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని ఏఎస్ఐ ఆంజనే యులు సూచించారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు ఎదుట ఆదివారం ఏఎస్ఐ ఆధ్వర్యంలో నారా యణ పేట పోలీసులు ప్రజలకు సైబర్ నేరాలు, మత కల హాలు, గొడవలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలు, బాల్యవివాహాలు, వాహనాలు నడిపే సమ యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల కార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఉపయోగం తదితర సామా జిక అంశాలపై నారాయణపేట పోలీసులు ప్రజ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మా ట్లాడుతూ ప్రజలు సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని, లాటరీ తగిలిందని, తక్కువ వడ్డీకి లోన్ ఇస్తామని, గిఫ్ట్ ప్యాక్‌లు వచ్చాయని, తక్కువ ధరలకు



వాహనాలు దొరుకుతాయని, ఎవరైనా పై అధికారి వాట్సాప్ డీపీ పెట్టుకుని వాట్సాప్ లో మెసేజ్ చేసి డబ్బులు పంపమని అడిగితే పంపరాదని తెలిపారు. మొబైల్ ఫోన్లో బ్లూ లింక్స్ ఓపెన్ చేయరాదని, ఎవ రైనా ఓటీపీ లు అడిగితే చెప్పరాదని, మోసపూరిత ఆశలకు గురికాకుండా అప్ర మ త్తంగా ఉండాలని, అనుకోకుండా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెం బర్‌కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.కార్యక్రమంలో హెడ్ కాని స్టేబుల్ నారాయణ, పీసీహన్మంతు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో రాణించాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ - మక్తల్

విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించాలని డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం కప్ జిల్లాస్థాయిలో బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కరాటే విద్యార్థులు నేటి నుంచి జనవరి 3 వరకు జరగబోయే రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు వెళుతున్న కరాటే విద్యా ర్థులకు కోచ్‌గా సలాం బిన్ ఉమార్ , టీం మేనేజర్‌గా అమ్రేష్‌లు వ్యవహరి స్తారని జిల్లా క్రీడల అధికారి అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్‌లో మన ప్రాంత విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. రాష్ట్ర స్థాయిలో పథకా లను సాధించి మన ప్రాంత పేరు ప్రాఖ్యాతలు తీసుకోరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి వెంకటేష్ శెట్టి, బీ. కే.ఆర్. ఫౌండేషన్ ఫౌండర్ బాలకృష్ణ రెడ్డి , మాజీ జెడ్ పీటీసీ లక్ష్మారెడ్డి , ఎక్స్ ఎంపీపీ హనుమంతు , టౌన్ అధ్యక్షులు రవికుమార్, కరాటే వ్యవస్థాపకులు సలాం బిన్ ఉమార్ , కరాటే మాస్టర్ అమ్రేష్, అంజన్ ప్రసాద్, ఎండి సలీం, వెంకటేష్, శేఖర్, చాంద్‌పాషా, మౌనిక కరాటే విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్నమాజీ మంత్రి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని జములమ్మ అమ్మవారిని కుటుంబ సమేతంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బాసు హనుమంతు నాయుడు స్వగృహంలో మీడియా సమా వేశం ఏర్పా టు చేసి మాట్లాడారు. జములమ్మ అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతో షంగా ఉందన్నారు.. ఓ శక్తి పీఠం జోగులాంబ తల్లి ఉన్న ప్రాంతం ఈ గద్వాల జిల్లా అని పేర్కొన్నారు. తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డ కూడా తిరుమల శ్రీవారిని దర్శించుకుని తలనీలలో సమర్పించుకోవాలని అనుకుంటారని అన్నారు. గతంలో తిరుమల దర్శనాల విషయంలో ఎలాంటి తేడా లేకుండా జరిగాయి. తిరు మలలో తెలంగాణ భక్తులు రాజకీయ నాయకులపై వివక్ష చూపుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రతినిధులకు టీటీడీ గతంలో కల్పి స్తున్న సౌకర్యాలను పునరుద్ధరించాలని కోరారు. తిరుమలలో జరిగే బ్రహ్మో త్సవాలకు గద్వాల్ ప్రాంతం నుంచి పట్టు చీరను సమర్పించడం ఆనవాయితీగా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ కిషోర్, రవి ప్రకాష్ గౌడ్, మోనేష్, శేఖర్ నా యుడు, తిరుమలేష్, గంజీపేట రాజు, ఎండి మాజ్, వీరేష్ గౌడ్, చంద్రన్న గౌడ్, ఎస్.రాము నాయుడు, కంగారు తిమ్మప్ప, ముని మౌర్య, బాసు గోపాల్, బిచుపల్లి, సూరి, మహబూబ్, జస్వంత్, జనార్ధన్, చాకలి శ్రీనివాసులు, భాస్కర్, వెంకటేష్ గౌడ్, రమేష్, కామేష్ పాల్గొన్నారు.

రెండ్రోజుల్లో సర్వే పూర్తి చేయాలి : ఎంపీడీఓ

నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండల పరిధిలోని కోటకొండ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆదివారం పేట మండల ఎంపీడీవో సుదర్శన్ పరిశీ లించారు. డిసెంబర్ నెల ఆఖరి వరకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను పూర్తి చేయాలని ఎంపీడీవో సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి, బిల్ కలెక్టర్ నరసింహ, సి సి విజయకుమార్, శ్రీనివాస్, రామచందర్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

పంటలకు కనీసం ధరల చట్టం ఏర్పాటు చేయాలి..

కేంద్ర ప్రభుత్వం రైతులు పండించే పంటలకు కనీస మద్దతు ధర చట్టం ఏర్పాటు చేయాలని అఖిల భారత రైతు ఐక్య సంఘం జాతీయ సభ్యులు బీ.రాము డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టం ఏర్పాటు చేయాలని, రైతుల రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 26వ తేదీ నుండి శంభు సరిహద్దుల్లో జగ్జీత్ సింగ్ దల్లే వాల్ నిరాహార దీక్ష చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే రైతులతో చర్చలు జరపాలని కోరారు.

